జ్యోతినగర్‌లో డెంగ్యూ కేసు నమోదు.. జాగ్రత్తలు పాటించాలి

జిల్లా వైద్య అధికారి డాక్టర్ గాయత్రిదేవి

సంగారెడ్డి టౌన్, జులై 5, ప్రభాతవార్త: వర్షాకాలం ప్రారంభం అయినందున వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ గాయత్రిదేవి అన్నారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దోమల ద్వార మలేరియా, డెంగ్యూ, చికన్‌గున్యా తదితర వ్యాధులు ప్రబలుతాయన్నారు. జిల్లాలోని రామచంద్రాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జ్యోతినగర్ ప్రాంతంలో ఒక డెంగ్యూ కేసు నమోదైనట్లు ఆమె పేర్కొన్నారు. కాలనీలో డెంగ్యూ వ్యాధి బారిన వ్యక్తిపడటంతో పిహెచ్‌సి డాక్టర్, సిబ్బందితో కలిసి దోమ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమ (ఏడిఎస్ దోమ-టైగర్ దోమ)లు వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతంలో ఉంటాయని, అందుకు వర్షపు నీరు నిల్ల ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేనే పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి శ్రీరాం సుధాకర్, సబ్ యూనిట్ అధికారి మల్లికార్జున్, వైద్యాధికారి డాక్టర్ రజిత, సాయి ప్రసాద్, శ్రీకాంత్, ఏఈ శంకర్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ కేజ్‌వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు : ఎస్‌పి

సంగారెడ్డి బ్యూరో, జూలై 5 ప్రభాతవార్త: ట్రాక్టర్ కేజ్‌వీల్స్‌తో రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బాలస్వామి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ ట్రాక్టర్‌లను కేజ్‌వీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడపడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతాయని, అలా ట్రాక్టర్‌లను కేజ్‌వీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని, కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయి కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్లేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్‌వీల్స్‌తో రోడ్డుపై నడవపద్దని, అలా నడపడం వల్ల రోడ్లు ధ్వంసమై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ట్రాక్టర్ కేజ్‌వీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కాబట్టి ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు.

జోగపేట ప్రభుత్వాసుపత్రిని పరిశీలిస్తున్న డిసిహెచ్‌ఎస్ సంగారెడ్డి

జోగిపేట ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

నిర్లక్ష్యం వహించిన సిబ్బందికి మెమోలు జారీ

డిసిహెచ్‌ఎస్ సంగారెడ్డి

జోగిపేట, జూలై 5,ప్రభాతవార్త: అందోలుకు నర్సింగ్ కళాశాలతోపాటు 150 పడకల ఆసుపత్రిని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంజూరు చేయించారని, దీనికోసం అందోలు శివారులో ఏడెకరాల స్థలాన్ని కేటాయించటం జరిగిందని డిసిహెచ్‌ఎస్ సంగారెడ్డి తెలిపారు. శుక్రవారం జోగిపేట ఏరియాఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులను తిరగటంతోపాటుగా టాయిలెట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగిపేట ఆసపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా ఎపుడూ పర్యవేక్షిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రిలో విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురికి మెమోలు కూడా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో అన్నిరకాల సేవలు సమర్థవంతంగా అందుతున్నాయన్నారు. సిబ్బంది కొరతలేదని, డాక్టర్ల కొరత మాత్రం ఉందని తెలిపారు. ఇకపోతే ఆసుపత్రిలో ఏలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. త్వరలో జోగిపేటకు మంజూరైన నర్సింగ్ కళాశాల, మాతాశిశుసంరక్షణ కేంద్రానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ శంఖుస్థాపనకూడా చేయనున్నట్లు తెలపారు. ప్రస్తుతం జోగిపేట ఆసుపత్రికి రూ.2కోట్లు మంజూరు చేశారని, వీటితో డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్లు తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి జోగిపేట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.

భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తా

రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సమస్యలు ఆడిగి తెలుసుకుంటున్న మంత్రి

అక్కన్నపేట, జూలై 5,ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయి ఆర్ అండ్ ఆర్ కాలనీలోని సేవాలాల్ మహారాజ్ తండాలో సిద్దిపేట జిల్లా కల్టెక్టర్ మను చౌదరితో కలసి పర్యటించారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. సేవాలాల్ మహారాజ్ తండాలో మంచినరీటి పదుపాయం ఓవర్‌హెడ్ ట్యాంక్, విద్యుత్ సరఫరా, ఇండ్ల పట్టాలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పాఠశాలలు తదితర సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంరతం వ్యవసాయ పొలాల వద్ద పనులు చేస్తున్న మహిళా రైతులతో మంత్రి ఆగి ముచ్చటించారు.

వానమ్మ ఒక్కసారన్నా వచ్చిపోవమ్మా

-జల కడవలతో బతుకమ్మ ఆడిన మహిళలు

ఎర్రవల్లిలో జల కడవలతో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మర్కుక్, జూలై 5 (ప్రభాతవార్త): వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి సరైన వర్షాలు రాక, మొలకెత్తిన మొక్కలకు నీరు లేక, వేసిన విత్తనం మొలకెత్తక రైతులు ఆందోళన చెందుతున్నారు. వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ మండల పరిధిలోని ఎర్రవల్లిలో శుక్రవారం మహిళలు జల కడవలతో వానమ్మా వానమ్మా ఒక్కసారన్నా వచ్చి పోవమ్మా అంటూ బతుకమ్మ ఆడారు. అనంతరం వర్షాలు కురవాలని కోరుతూ బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే సరైన సమయానికి వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తచేశారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని కోరారు.

బిసి భవన్, ఫంక్షన్ హాల్, స్టడీ సర్కిల్‌లకు నిధులు కేటాయించాలి

హుస్నాబాద్ టౌన్, జూలై 5,ప్రభాతవార్త : పట్టణంలో బిసి భవన్, బిసి ఫంక్షన్‌హాల్, బిసి స్టడీ సర్కిల్‌ల నిర్మాణానికి భూమితో పాటు నిధులను కేటాయించాలని కోరుతూ శుక్రవారం బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో బిసిలు50శాతం మండల వ్యాప్తంగా 60శాతం జనాభా ఉంటారని వీరంతా పేద మధ్య తరగతి వారన్నారు. ఈ భవనాలు అందుబాటులోకి తీసుకువచ్చి వారికి ప్రధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రికి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

నా కళ్లు..చెవులు అన్నీ మీరే..!

- ప్రజా ప్రతినిధులులేరు.. ప్రజల్లోకి మీరే వెళ్లి సమస్యలు తెలుసుకోవాలి..
- అభివృద్ధిలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు..
- విధులపట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జూలై 5,ప్రభాతవార్త

నా కళ్లు..చెవులు అన్ని మీరే, గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల పదవి కాలం ముగిసిన నేపథ్యంలో ప్రజల సమస్యలను మీరే అడిగి తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని సమీకృతభవన సముదాయ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సిద్దిపేట, కరీంనగర్, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతోపాటు నియోజకవర్గ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని, విద్యా, వైద్యం, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యతతో పాటు పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజ లకు ఇచ్చిన హామీ మేరకు హుస్నాబాద్‌ను పర్యటక కేంద్రంగా తయారు చేస్తానని, ఇక్కడి నుండి చేవలు, గొర్రెలు, మేకలు హైదరాబాద్‌కు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు శక్తివాంచన లేకుండా కృషి చేయాలన్నారు. మూడు జిల్లాలలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్లు, తాగునీరు, ఇరిగేషన్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న పనుల రూట్ మ్యాప్‌ను అధికారులు వెంటనే తయారు చేయాలని తయారు చేసిన మ్యాప్‌లలో అత్యవసరంగా చేయాల్సిన పనులను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నిర్వహించిన ఈ సమావేశంలో అన్నిశాఖల అధికారులతో మంత్రి దాదాపు ఆరు గంటలు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వార అమ లవుతున్న చేనేత, వ్యవసాయ ఆధారిత రంగాల్లో పథకాలు అన్ని పేదలకు రైతులకు అందేలా అధికా రులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు పధవికాలం ముగిసిందని ప్రజలు సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అనే ప్రశ్న రాకుండా చూసుకోవాలని ప్రతీ అధికారి గ్రామాల్లో తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు సాధ్యమైనంత వరకు సమస్యల పరిష్కారం చేయాలని పరిష్కారం కాని సమస్యలను తమదృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని మండలాలలో ప్రభుత్వ భూముల వివరాలు స్వీకరించి ల్యాండ్‌బ్యాంక్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాలు కేటాయించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. సమావేశంలో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్యతో పాటు సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో పాటు హుస్నాబాద్ ఆర్‌డివో రాంమూర్తి, తహసీల్దార్ రవిందర్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్...

శుక్రవారం వన మహోత్సవం సందర్భంగా పట్టణంలోని మోడల్ స్కూల్(ఆదర్శ)పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతోకలసి మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు హుస్నాబాద్‌కు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ప్రతీ విద్యార్థి కనీసం ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షణ బాద్యతలు తీసుకోవాలన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

సింగరేణిని కాపాడుకునేందుకు ఉద్యమించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను వెంటనే రద్దు చేసి ప్రభుత్వంగా సింగరేణి సంస్థకే నేరుగా బొగ్గు బ్లాక్‌లని కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బొగ్గు గనులను సింగరేణిని కాపాడుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట శుక్రవారం సీపీఎం అధ్వర్యంలో అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీ నీ సైతం ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించిందన్నారు. బొగ్గు గనులశాఖ మంత్రిగా రాష్ట్రానికి చెందిన కిషన్‌రెడ్డి హైదారాబాద్ కేంద్రంగానే వేలం పాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయన్నారు. సింగరేణిని ప్రైవేటీకరించబోమని అబద్దాలు చెప్పడం బుకాయించడం వారికే చెల్లుతుందన్నారు. సింగరేణి దివాళా తీయించే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణకు మణిహారంగా ఉన్న సింగరేణిని కాపాడుకునేందుకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. లాభాలలో నడుస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో వేల కోట్ల రూపాయాలు చెల్లిస్తున్న సింగరేణిని కాపాడుకోవాలన్నారు. తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న పాలకులపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకలు గోపాలస్వామి, శశిధర్, సత్తిరెడ్డి, వెంకట్, కృష్ణారెడ్డి, రవికుమార్, అరుణ్‌కుమార్, శ్రీనివాస్, శిరీష, రవీందర్, కనకచారి, ఇస్తారి, కొమరయ్య, కనకయ్య, రంజిరెడ్డి, సాయి, శేఖర్, శోభ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్‌లో అందజేశారు.

25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించిన సిపి

సిద్దిపేట అర్బన్(దౌల్తాబాద్), జూలై 5, ప్రభాతవార్త : దౌల్తాబాద్ మండలం ముబారాసుపూర్ గ్రామానికి చెందిన దాయాదుల మధ్య 25 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకొని భూ సమస్యను సిద్దిపేట సీపీ అనురాధ పరిష్కరించారు. సీపీ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముబారాసుపూర్‌కు చెందిన జక్కుల నర్సయ్యకు లింగయ్య, పాపయ్య, నారాయణ, రామచంద్రం, మల్లయ్యలు ఉన్నారు. మల్లయ్యకు రాజయ్య, లింగం ఇద్దరు కుమారులు ఉన్నారు. వరసకు పెద్ద నాన్న అయిన రామచంద్రం వద్ద ఎకరం 13 గుంటల భూమి రూ.13 వేలక కొనుగోలు చేశారు. ఇందుకు గానూ రాజయ్య రూ.4,500, లింగం రూ.9,500లు రామచంద్రంకు చెల్లించారు. ఈ క్రమంలో రామచంద్రం అట్టి భూమిని లింగయ్య పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ఈ నేపథ్యంలో ఇరువురి మధ్య వివాదం తలెత్తింది. రాజయ్య కుమారుడు వెంకటేష్, యాదగిరి సదరు భూమిలోంచి 20 గుంటల భూమిని సాగు చేసుకుంటున్నారు. లింగయ్య పేరిట ఉన్న మరో 4 ఎకరాల 30 గుంటల భూమిని సాగు చేయకుండా రాజయ్య భార్య లక్ష్మీ, కుమారులు యాదగిరి, వెంకటేష్‌లు అడ్డురావడంతో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించిన సమస్య పరిష్కారం కాలేదు. గత నెల 6 సమస్యను పరిష్కరించాలని సీపీ కార్యాలయానికి లింగయ్య వచ్చి వివరాలను సీపీ డా॥అనురాధకు వివరించారు. వెంటనే సీపీ డా॥అనురాధ తొగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్‌దీప్‌లను గ్రామానికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఇరువురు కుటుంబ సభ్యులకు అరు గంటల పాటు కౌన్సిలింగ్ ఇచ్చి లింగయ్య తన పేరిట ఉన్న 20 గుంటల భూమిని వెంకట్, యాదగిరి పేర్లపై రిజిస్ట్రేషన్ చేశారు. భూ సమస్యకు పరిష్కారం లభించడంతో బాధితులు సీపీకి కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు పంచుకొని అనందం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ

చిన్నశంకరంపేట, జూలై 5,ప్రభాతవార్త: గిరిజన వసతి గృహాల్లోని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ సూచించారు. శుక్రవారం నాడు చిన్నశంకరంపేటలో ఎస్టీ బాలుర వసతి గృహం, ఎస్సీ బాలుర వసతి గృహాలను ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వసతి గృహంలోని విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. గదులను, మరుగుదొడ్లను న్యితం శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహం చుట్టూ మొక్కలను నాటాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వార్డెన్‌లు సత్యనారాయణ, శివరాంలు ఉన్నారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

-జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రమేష్

సంగారెడ్డి టౌన్, జులై 5, ప్రభాతవార్త:

ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి రమేష్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో మహిళా సంధికారత కేంద్రం భేటీ బచావో-భేటీ పడావో ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ సంయుక్త అవగాహన కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రమేష్ మాట్లాడుతూ మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. నూతన చట్టాలు భారత రాజ్యాంగం గురించి, బాలల హక్కులు, హెల్ప్ నంబర్స్, ఆరోగ్య సూచనలు, సైబర్‌నేరాలు, భ్రూణ హత్యలు లాంటి అంశాలపై అవగాహన పొంది ఉండాలన్నారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి కే లలిత కుమారి మాట్లాడుతూ పిల్లల రక్షణ విషయంలో జాగ్రత్త వహించాలని, చుదువు అందరికి అవసరమని గుర్తు చేవారు. కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశం, డిసిపిఓ రత్నం, మహిళా సాధికారిత కేంద్రం సమన్వయకర్త పల్లవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి టౌన్, జూలై 5, ప్రభాతవార్త: మహిళా శక్తి లబ్దిదారులు అందించాల్సిన యూనిట్ల గ్రేడింగ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట మిని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామీణ మహిళా శక్తి కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి మాట్లాడుతూ మహిళ సాధికారకు ప్రభుత్వం మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసేందుకు మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేసి జిల్లాలోని ఆయా బ్యాంకుల శ్రీనిధి ద్వార మహిళా శక్తి యూనిట్ల లబ్దిదారులను ఎంపిక చేయాలని, ఎంపిక సక్రమంగా నిర్వహించాలన్నారు. వివిధ రకాలైన ఈవెంట్ మేనేజ్‌మెంట్, మైక్రో ఎంటర్‌ప్రైజెస్, వ్యవసాయ పనిముట్లు, పాడిపరిశ్రమ, కోళ్ల పెంపకం, మహిళా క్యాంటీన్ తదితర 13 రకాల యూనిట్ల ద్వార మహిళలకు ంచి ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తారన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి మహిళా సంఘాలు ఆయా శాఖల అధికారులతో సమన్వయంతో సబ్సిడీ పథకాలు విరవిగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదికారులు నెలవారిగా టార్గెట్‌లు పూర్తి చేయాలని, అందుకు బ్యాంకర్లు తమ వంతు సహకరించాల, అందుకు జిల్లా ఎల్‌డియం ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

50 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

చిన్నకోడూరు, జూలై 5, ప్రభాతవార్త : చిన్నకోడూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంనగర్ గ్రామం ఎస్సీ కాలనీలో నర్సవ్వ ఇంట్లో అక్రమంగా ంషన్ బియ్యం నిల్వ చేసినట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, చిన్నకోడూరు పోలీసులు వెళ్లి శుక్రవారం దాడి చేసి 50 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో రేషన్ బియ్యం, ఇసుక రవాణా చేసిన నిల్వ చేసినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా చేసిన నిల్వ చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ద్విచక్ర వాహనాలు సీజ్

చిన్నశంకరంపేట, జూలై 5,ప్రభాతవార్త: వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. శుక్రవారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని 5 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు హెల్మెట్‌లు, కారు నడిపే వారు సీట్ బెల్టును తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. వాహనాలను నడిపెటప్పుడు వాహనం యొక్క దృవ పత్రాలు వెంట పెట్టుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ద్విచక్ర వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

ప్రైవేట్ స్కూళ్ల దందా..బుక్స్ అమ్మకాల్లో దోపిడీ

- రూ.5 వేల నుంచి 15 వేల వరకు వసూలు
- బెంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- విద్యాశాఖ దృష్టి సారించాలని తల్లిదండ్రుల వినతి

నారాయణఖేడ్, జూలై 5 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన పాఠ్య పుస్తకాలే ఉంటాయి. ప్రైవేట్ స్కూళ్లల్లో వారు సొంతంగా తయారు చేసుకున్న సిలబస్ బుక్కులే ఉంటాయి. వాటిని ఆయా పాఠశాలల్లోనే కొనాల్సి ఉంటుంది. నామ మాత్రంగా స్కూళ్లలో కాకుండా వారికి అనుకూలంగా ఉన్న ఇతర స్టేషనరీ షాపుల్లో పుస్తకాలను ఉంచుతూ బుక్కుల పేరిట డబ్బులు సంపాదిస్తున్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రైవేట్ పాఠశాలలలు ప్రతి సంవత్సరం పుట్టగొడుగుల్లా వెలుస్తూనే ఉన్నాయి. నారాయణఖేడ్ పట్టణంతోపాటు ఆయా మండలాల్లో 100 వరకు ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. వివిధ రకాల ఫీజులు, యూనిఫాంలు, ఐడీకార్డులు, బుక్స్ పేరుతో ఆయాపాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దోచుకుంటూనే ఉన్నారు. రోజు వారి వేతనంపై జీవించే పొరులుసైతం తమ పిల్లలను మంచి స్కూళ్లలో చదివించాలనే ఉద్దేశంతో ఉన్నారు. దీనికి అనుగుణంగా కొన్ని ప్రైవేట్ స్కూళ్లు క్యాచ్ చేసుకుంటున్నాయి. స్కూల్ ఫీజులే కాకుండా విద్యార్థులకు అవసరమైన సామాగ్రీ ఆయా స్కూళ్లలో కొనుగోలు చేయాలి. ఐడీ కార్డు, బెల్టు, సాక్సు, షూ, యూనిఫాం, బుక్కులు అన్ని ఆయా పాఠశాలల్లోనే కొనుగోలు చేయాలి. ఆయా స

ప్రతి ఒక్కరు మితంగా ఆహారం తీసుకోవాలి

-పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే

పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ ఏ.గోపాలకృష్ణ గోఖలేను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండడానికి ఉత్తమమైన ఆహార అలవాట్లతో ముందుకు సాగితే జీవితం ఆనందకరంగా ఉంటుందని పద్మశ్రీ అవార్డుగ్రహీత, ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మల్టీఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ ఏ.గోపాలకృష్ణ గోఖలే అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరు కాగా కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ ఎన్.మురళీకృష్ణ, బబ్లూ(వెంకటకృష్ణ), మన్నె దామోదర్‌రెడ్డి, వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు బి.వెంకటస్వామి, వివేక్, సంతోష్‌గౌడ్, ప్రవీణ్, రాజు, సునీల్‌కుమార్, పద్మ, రత్నాకర్‌రెడ్డి, చందు, పైడి రాజు, మురళీ పంతులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పార్కులో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ గోపాలకృష్ణగోఖలే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలనుకునే మితంగా ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటుచేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టిని సారించాలన్నారు. ఈ సందర్భంగా పద్మశ్రీ గోపాలకృష్ణ గోఖలేని ఘనంగా సత్కరించారు.

బోనాల జాతర, గురుపౌర్ణమి సందర్భంగా గురువులకు అవార్డులు

చిక్కడపల్లి, జూన్ 5 ప్రభాతవార్త: తెలంగాణ బోనాల జాతర, గురుపౌర్ణమి సందర్భంగా 'గురువులకు అవార్డులు' ప్రదానం చేయాలని నిర్ణయించిన భారత్‌ఆర్ట్స్ అకాడమి అధ్యక్షుడు, జైజవాన్ జై కిసాన్ జై కళాకార్ అధినేత కె.వి.రమణరావు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, గురువులకు అవార్డులను అందిస్తామని, అన్ని కళారూపాల ప్రదర్శనలు, మాస్టర్లకు అవార్డులను ఇవ్వాలని నిర్ణయించాలని, ఇందుకోసం కళాకారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తులకు ఆఖరి తేదీ జూలై 5వ తేదీ అని, ఇతర వివరాలకు 7207177000 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చని తెలిపారు.

గుంతల రోడ్లను ఆధునీకరించేందుకు చర్యలు

-కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూలై 5 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో గుంతలమయంగా ఉన్న రోడ్లను ఆధునీకరించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీవినయకుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని కెనరా బ్యాంక్ లేన్, మోర్ సూపర్ మార్కెట్ పరిధిలో గుంతలమయంగా రోడ్లు ఉన్నాయని స్థానికులు చేసిన ఫిర్యాదుమేరకు సంబంధిత అధికారులతో సమీక్షించి దెబ్బతిన్న రోడ్లను తిరిగి ఉపయోగించుకునే విధంగా చర్యలు చేపట్టడంతో ప్రజలు, వాహనదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వర్షాకాలం కూడా వస్తుండడంతో తక్షణ చర్యల్లో భాగంగా 'జెట్‌ప్యాచ్ వర్క్' ద్వారా రోడ్ల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామని, అంతేకాకుండా నూతన రోడ్లు, ఫుట్‌పాత్‌ల ఏర్పాటుతో డివిజన్‌ను మరింత అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కార్పొరేటర్ ఆదేశాల మేరకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, బిజెపి నాయకులతో కలిసి జెట్‌ప్యాచ్ వర్క్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, బిజెపి నాయకులు సాయికుమార్, లక్ష్మణ్ యాదవ్, ఆనంద్‌రావు, జ్ఞానేశ్ పాల్గొన్నారు.

ఐటీ కట్టే రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలి

నార్సింగి సహకార సంఘం సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ తోలికట్ట కృష్ణ

నార్సింగి, జూలై 5 ప్రభాతవార్త : ఐటీ కట్టే రైతులకు కూడా రైతు భరోసాను ఇవ్వాలని నార్సింగి సహకార సంఘం చైర్మన్ తీర్మాణించింది. శుక్రవారం నార్సింగి సహకార సంఘం సమావేశం నిర్వహించి, రైతుల అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తీసుకున్నారు. ఇందులో 98.శాతం మంది రైతులు ఆదాయపు పన్ను కట్టుకొని, భూములు సాగు చేస్తున్న రైతులకు, 5.ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసాను ఇవ్వాలని లిఖిత పూర్వకంగా రాసిచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ తోల్‌కట్ట కృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బందు, రైతు భరోసా పతకాలు అమలు చేయాలని కోరారు. సాగు చేయని భూమికి, ఐదెకరాల పైనున్న వారికి రైతు భరోసాను నిలిపి వేయడం న్యాయమైన విషయమేనని తెలిపారు. రైతులను ఆదుకుంటేనే రాష్ట్ర ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలు, కూరగాయలు పండించే వీలుందని, రైతులను విస్మరిస్తే ఆహార ధాన్యాల కొరత ఏర్పడే ప్రమాదముందని కృష్ణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డిసిఓ ఆర్ఎంవి.ఆనంద్‌రావ్, మాజీ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రతినిధులు శివరాజ్, డైరెక్టర్‌లు విష్ణు వర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, రైతులు భూపాల్‌రెడ్డి రాములు, గండయ్య, రాజేందర్, గణేష్, కొమురయ్య, లక్ష్మయ్య, శంకరయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎండిఏ కమిషనర్‌కు శుభాకాంక్షల వెల్లువ

హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను సత్కరిస్తున్న అహ్మదుల సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు.

నార్సింగి, జూలై 5 ప్రభాతవార్త : హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు మణికొండ ప్రాంతానికి చెందిన సిటిజెన్స్ కౌన్సిల్ సభ్యులు ఆరిఫ్ మహ్మద్, ఉపేందర్‌నాథ్‌రెడ్డిలు పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ అవినీతికి మారు పేరుగా మారిందని, పార్కు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని హెచ్ఎండిఏ చైర్మన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. హెచ్ఎండిఏ అనుమతి పొందిన లేఔట్‌లోని రహదారులకు రెండు వైపులా ప్లాట్ యజమానులతో ఒప్పందం కుదుర్చుకొని కబ్జా చేసుకుంటున్నారన్నారు. అనుమతులు పొందిన వాటికన్నా అధికంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, కట్టడాలు పూర్తి కాకుండానే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు ఇస్తున్నారన్నారు. ఆంబియన్స్ కోర్టు అపార్టుమెంట్‌లోని డ్రైనేజీని పండెన్‌వాగులో కలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారని, చట్ట విరుద్ధమైన పనులను అడ్డుకోవాలని కమీషనర్‌ను కోరామని వివరించారు. మేము తెలిపిన అన్ని సమస్యలు కమీషనర్ సావధానంగా విన్నారని, త్వరలోని అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీనిచ్చారని కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల తెలిపారు.

సినీఫక్కీలో ఆపరేషన్ పార్థా గ్యాంగ్

-నగరంలో మరో దొంగల ముఠా
-తెల్లవారుఝామునే దోపిడీలు చేస్తారు
-చేజింగ్ చేసి పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, జూలై 05, ప్రభాతవార్త: భాగ్యనగరంలో అంతర్రాష్ట్ర ముఠాలు మరోసారి చెలరేగాయి. మొన్న చెడ్డీ గ్యాంగ్, నిన్న థార్ గ్యాంగ్, తరువాత భవారియా ముఠాలు వరుస దాడులు, దొంగతనాలు, దారి దోపిడీలతో, స్నాచింగ్‌లతో రెచ్చిపోయారు. తాజాగా పార్థాగ్యాంగ్ నగరంలో హల్‌చల్ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాల్లో వరుస దోపిడీలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పార్థా ముఠాను శుక్రవారం తెల్లవారుఝామున సినీఫక్కీలో తెలంగాణ పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. రాబరీలో ఆరితేరిన ఈ దొంగల ముఠా పెట్రోల్ బంకులు, ఇళ్ళు, బ్యాంకులను కొల్లగొట్టడంలో సిద్ధహస్తులు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో వరుస దోపిడీల్లో ఈ ముఠాపై పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి.

నిఘా పెట్టిన పోలీసులకు పారిపోతూ చిక్కారు:

హైదరాబాద్ సివారుల్లో గత కొద్ది రోజులుగా పార్థాగ్యాంగ్ దోపిడీలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికే వీరిపై నగర పోలీసులు నిఘా ఉంచిన క్రమంలో నల్గొండ పోలీసులు ఛేజ్ చేస్తూ వచ్చారు. ఇటీవలె కాలంలో విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలను టార్గెట్ చేస్తూ దారి దోపిడీ దొంగలు చెలరేగిపోయారు. వీరిని పట్టుకోవడానికి నల్గొండ జిల్లా పోలీసులు ప్రత్యేక బృందాలుగా విడిపోయి మరీ నిఘా పెట్టారు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుఝామున హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఒక వ్యానులో పారుపోతున్న పార్థా గ్యాంగ్ పోలీసుల కంట పడ్డారు. దాంతో అప్రమత్తమైన నల్గొండ పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి నార్కట్‌పల్లి నుంచి వారి కదలికలను గమనించి వెంబడిస్తూ వచ్చారు. నల్గొండ పరిధి దాటి రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలోకి దొంగల ముఠా ప్రవేశించగా, ఛేజ్ చేస్తున్న నల్గొండ పోలీసులు సమాచారమందించడంతో హైదరాబాద్ పోలీసులు రంగంలోకి దిగారు. నల్గొండ పట్టణంలో దొంగతనం చేసి, వ్యాన్‌లో తప్పించుకు పారిపోతుండగా ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద పెద్ద అంబర్ పేట ప్రాంతంలో సినిమా లెవెల్‌లో వారిని పోలీసు బృందాలు తరిమాయి. ఈ క్రమంలో పోలీసులు చుట్టు ముట్టగా పార్థాగ్యాంగ్ ఎదురు దాడికి దిగారు. దొంగల ముఠా కత్తులతో తెగబడడంతో పోలీసులు కొన్ని రౌండ్లు గన్ ఫైర్ చేశారు. ఛేజ్ చేసే క్రమంలో నలుగురు ముఠా సభ్యులు పోలీసులకు చిక్కారు.

ఆదివాసీలు కిరాతకులుగా మారారు:

తెల్లవారుఝామున సమయంలో మాత్రమే దోపిడీలకు పాల్పడే పార్థా గ్యాంగ్ సభ్యులు పేస్ పార్థి అనే గిరిజన తెగకు చెందిన వారుగా తెలుస్తోంది. గుజరాత్‌లోని దవోద్ జిల్లాలో నహేడా అనే గ్రామానికి చెందిన గిరిజనులే పార్థా గ్యాంగ్‌గా రూపాంతరం చెందినట్లు సమాచారం. వీరు నేర ప్రవృత్తిని ఎంచుకోక ముందు అడవిలోని పోడు భూముల్లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. అడవి జంతువులను వేటాడడం వీరి ప్రధాన వృత్తి. మొదట్లో వీరు ఎలాంటి నేరాలూ చేయకుండా తమ వృత్తినే నమ్ముకుని బ్రతికేవారు. ప్రకృతి విపత్తుల వల్ల వ్యవసాయం వీరికి కలిసి రాకపోగా, వన్య మృగాలను వేటాడడం ప్రభుత్వం నిషేధించింది. దాంతో వీరికి బ్రతుకు తెరువు కరువై దిక్కుతోచని స్థితి ఏర్పడగా, వారి తెగపెద్ద అయిన రామ్‌జీ అనే వ్యక్తి ఐదుగురు సభ్యులతో దొంగల ముఠాను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చినట్లు పోలీసు రికార్డుల్లో నమోదయింది. వృద్ధుడైన రామ్‌జీ చెప్పిన నేర సూత్రాలు తప్పకుండా పాటిస్తారని, తమ ముఠాలో ఎవరైనా పోలీసులకు పట్టుబడితే హింసను తట్టుకుంటారు తప్ప ఇతర సభ్యుల వివరాలు బయట పెట్టరని పోలీసులు తెలిపారు. తమ తెగను కాపాడుకునేందుకు నేరప్రవృత్తిలోకి వచ్చిన ఈ గిరిజనులు క్రమంగా పదుల సంఖ్యలో వృద్ధి చెంది వరుస నేరాలకు పాల్పడుతున్నారన్నారు. తొలుత ఏడుగురు సభ్యులతో ఈ ముఠా ఉండేదని తెలిసింది. దోపిడీలు చేసే సమయంలో ఒళ్ళంతా నూనె రాసుకుని బట్టలు లేకుండా చెడ్డీలు ధరించి చోరీలకు పాల్పడే ప్రక్రియ ఈ ముఠానే మొదలు పెట్టింది. కాగా ఆరంభంలో చెడ్డీ గ్యాంగ్ వీరితో కలిసి ఉండేది. క్రమంగా అది వేరు పడడంతో పార్థా గ్యాంగ్ తమ పంథాలో దోపిడీలు చేస్తున్నారు. 1987లో ప్రారంభమైన వీరి నేరాలు 1999లో వెలుగు చూశాయి. మొదట్లో ఉత్తరాది రాష్ట్రాల్లో దోపిడీలు చేసే పార్థా గ్యాంగ్ అక్కడ కేసులు పెరిగి ప్రజలు అప్రమత్తమవ్వడంతో దక్షిణాది రాష్ట్రాల్లో తమ నేర పరంపర కొనసాగిస్తూ వస్తున్నారు. సీసీ కెమేరాలు వచ్చాకా వారి వేష భాషలు, చేసే అకృత్యాలు బయట పడ్డాయి.

వీరి కన్ను పడిన నగరానికి ముప్పే:

పార్థా గ్యాంగ్ కన్ను ఏ నగరం పైన పడితే ఆ నగరానికి నెల ముందే చేరుకుని వివిధ ప్రాంతాల్లో పలు రకాలుగా రెక్కీలు నిర్వహిస్తారని పోలీసులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము టార్గెట్ చేసిన ఇళ్ళ పైన రాత్రంతా వేచి ఉండి తెల్లవారుఝామున దోపిడీలకు తెగబడతారు. టార్గెట్ చేసిన ఇంట్లోకి చొరబడినప్పుడు ఎవరైనా వారిని చూస్తే తక్షణమే దాడి చేసి రక్త పాతం సృష్టించిన ఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. వేరు వేరు భాషలు మాట్లాడుతూ బెడ్ షీట్లు అమ్మే వారిగా, వెంట్రుకలు సేకరించేవారిగా వీరు టార్గెట్ చేసిన నగరాల్లో వీధి వీధీ తిరుగుతుంటారని నగర పోలీసులు హెచ్చరించారు. అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారమందించమని ప్రజలకు సూచించారు.

ఉద్యోగులకు న్యాయం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వీరేష్‌బాబు

సైఫాబాద్, జులై 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వైద్య విధాన్ పరిషత్‌ను రద్దు చేసి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసుగా మార్చాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవాంహిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్య వర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వీరేష్‌బాబు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎల్, పిర్సిని త్వరలోనే ప్రకటించాలని, జివొ నెంబరు 317 ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం జరగకముందే ప్రభుత్వం బదిలీల ఉత్తర్వులను జారీ చేయడం అన్యాయమన్నారు. తెలంగాణ వైద్య విధాన్ పరిషత్‌లో 317 అలోకేషన్ అయిన పూర్తియి ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభించాలనే సమయంలో బదిలీ ఉత్తర్వులు రావడంతో ఉద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారు తెలిపారు. తక్షణమే ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఆరోగ్యమ్మ, సైదమ్మ, సుజాత, అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

రహ్మత్‌నగర్‌లో రోడ్డు వెడల్పు పనుల కోసం ప్రణాళికను పరిశీలిస్తున్న జిహెచ్ఎమ్‌సి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి, కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి.

యూసుఫ్‌గూడ, జులై 05, ప్రభాతవార్త

రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా జిహెచ్ఎమ్‌సి అధికారులు త్వరితగతిన దృష్టి సారించాలని రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు.శుక్రవారం డివిజన్ పరిధిలో హెచ్ఎఫ్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సామాజిక భవనాన్ని జోనల్ కమీషనర్‌తో కలిసి పరిశీలించారు.పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న యూసుఫ్‌గూడ నుంచి రహమత్‌నగర్ వరకు రోడ్డు వెడల్పు పనులు కూడా చేపట్టాలని కోరారు. అందుకు సంబంధించిన ప్రణాళికలను పరిశీలించారు.తొందరలోనే వీటి విషయమై కమీషనర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.ఈకార్యక్రమంలో డిసి సేవా ఇస్లావత్, యి.యి రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించండి : బండి రమేష్

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జులై 5, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును కూకట్‌పల్లి ఇంచార్జీ బండి రమేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. బండి రమేష్ శుక్రవారం ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును ఆయన పేషీలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గానికి సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై రమేష్ మంత్రితో చర్చించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన పదికోట్ల రూపాయల పనుల ప్రారంభోత్సవానికి మంత్రిని రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈనెల 10 తర్వాత ఎప్పుడైనా మంత్రి రానున్నట్లు బండి రమేష్ పేర్కొన్నారు.

ఏపంహెచ్ఓ సల్మాన్ రాజు వేధింపులపై కాంగ్రెస్ నేతలకు ఫిర్యాదు

కెపిహెచ్‌బి కాలనీ, జులై 5, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట ఏఎంహెచ్ఓ సాల్మన్‌రాజు వేధింపులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఏలు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌కి ఫిర్యాదు చేశారు. శుక్రవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విధులు సక్రమంగా నిర్వహిస్తున్న తమను వేధింపులకు గురి చేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రమేష్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లి ఎస్ఎఫ్ఏలకు తగిన న్యాయం చేస్తామని హామి ఇచ్చారు.

నగరంలో జరిగిన హైలైఫ్ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి

-జన శిక్షణ సంస్థాన్ కార్యక్రమ అధికారి మాలకొండయ్య

శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందచేస్తున్న అధికారి మాలకొండయ్య

ముషీరాబాద్, జూలై 5, ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది, ముందు తరాలకు ఆదర్శవంతంగా ఉండాలని జన శిక్షణ సంస్థాన్ కార్యక్రమ అధికారి మాలకొండయ్య సూచించారు. శుక్రవారం అప్స స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ జన శిక్షణ సమస్థాన్ సహకారంతో దోమలగూడలోని బండనగర్ కమ్యూనిటీ హాల్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 1800 మందికి ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ధ్రువ పత్రాలు అందచేస్తున్నామని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో సుమారు 15 రకాల శిక్షణలు మహిలలకు ఉచితంగా అందించటం జరుగుతోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగినప్పుడే సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు వస్తుందని అన్నారు. అప్సా కార్యకర్త బొట్టు రమేష్ మాట్లాడుతూ అప్స సంస్థ ద్వారా బస్తీలలో వివిధ శిక్షణలు ఇవ్వటమే కాకుండా వారికి ఉద్యోగావకాశాలు కలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన టీచర్లు అరుణ, రజిత, పుష్పలీల, అప్సా ప్రతినిధులు శ్రావణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికుల జీవితాలను దెబ్బతీస్తున్న ప్రధాని మోడీ

సైఫాబాద్, జులై 5 ప్రభాతవార్త: దేశ నిర్మాణంల కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులు హక్కులను, జీవనోపాధిని ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం విచ్ఛిన్నం చేస్తున్నదని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్‌రాజ్ ఆరోపించారు. ముఖ్యంగా అసంఘటిత కార్మికులకు ఉపాధి, సరైన ఆదాయ వనరులు దక్కక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా 3వ మహాసభలో ఆయన ప్రసంగించారు. సమాజంలో మౌలిక సదుపాయాలను నిర్మించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిర్మాణ కార్మికులకు తగిన కూలీ, సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ కల్పించడంలో సురక్షితమైన పని వాతావరణాన్ని మెరుగుపరచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన ఆరోపించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుంచి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పనిచేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభకు చెట్టుకింద శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఎఐటియుసి నేతలు ఉజ్జిని రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, కమతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కనువిందుగా కనకదుర్గ భరతనాట్య నృత్యవిభావరి

రవీంద్రభారతి, జులై 5 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ కనకదుర్గ నృత్యవిభావరి ఆధ్వర్యంలో రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో సంస్థ 42వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ శిష్య నృత్యకుసుమాలతో భరతనాట్య ప్రదర్శన కనువిందుగా నిర్వహించనున్నట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు, సంస్థ డైరెక్టర్, ప్రఖ్యాత నాట్యగురువు లయన్ నిర్మలా ప్రభాకర్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ నెల 8 సోమవారం సాయంత్రం 5.30నుండి సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగే సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్, విశిష్ట అతిథులుగా డా. మామిడి హరికృష్ణ, ఆచార్య భట్టురమేష్, నాట్యగురువులు అంబుబాబు, భాగవతుల సేతురాం, గౌరవ అతిథులుగా జి.వెంకట్‌రెడ్డి, లంక లక్ష్మీనారాయణ, డా. మహ్మద్‌రఫీ తదితరులు పాల్గొంటారని నిర్మలా ప్రభాకర్ వివరించారు.

7న సికింద్రాబాద్‌లో "జగన్నాథ రథయాత్ర "

హైదరాబాద్, జూలై 5,ప్రభాతవార్త:

ప్రతిసంవత్సరం శ్రీజగన్నాథ స్వామి రాంగోపాల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో పూరీలో జరిగే జగన్నాథ రథయాత్రతో పాటుగా నగరంలో జగన్నాథ భగవానుడు, బలభద్రుడు, సుభద్ర దేవతల రథయాత్రను నిర్వహిస్తుంది. సికింద్రాబాద్ జనరల్ బజార్‌లోని జగన్నాథ దేవాలయం ట్రస్ట్ నిర్వాహణలో గత 130ఏళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్టీ పురుషోత్తం మలాని మాట్లాడుతూ ప్రతిఏటా భగవంతుని రథోత్సవాన్ని ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. సికింద్రాబాద్-జంటనగరాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై భగవంతుని ఆశిస్సులు పొందుతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈనెల 7న (ఆదివారం)నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 6గంటల ఆలయ ద్వారా దర్శనం కోసం తెరవబడతాయని మధ్యాహ్నం 1.గంటలకు మూసివేయబడతాయన్నారు. ఆతర్వాత సాయంత్రం రథయాత్ర ఊరేగింపు ప్రారంభమై జనరల్ బజార్ మీదుగా ఎమ్‌జిరోడ్‌లో కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రాత్రి 6.30నుంచి 10.30వరకు హిల్‌స్ట్రీట్ ,రాణిగంజ్ గుండా వెళ్ళి మరుసటి రోజు ఉదయం 4గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటుందని పేర్కొన్నారు.

రావూరి భరద్వాజ జీవిత చరిత్ర అందరికీ ఉదాహరణ : జస్టిస్ శేషశయనారెడి

చిక్కడపల్లి, జూలై 5ప్రభాతవార్త: జీవితలక్ష్యాలను ఏ విధంగా చేధించాలంటే రావూరి భరద్వాజ జీవిత చరిత్ర ఉదాహరణ అని ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి అన్నారు. జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య టి.గౌరీశంక

గజ్వేల్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్ టౌన్, జూలై 5 (ప్రభాతవార్త): మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం 17వ వార్డులో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని, వర్షాలు సమృద్ధిగా కురువాలన్నా చెట్లు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్లు దుంబాల లక్ష్మి కిషన్‌రెడ్డి, వంటేరు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బొగ్గుల చందు, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

మర్కుక్‌లో వన మహోత్సవం

మర్కుక్‌లో మొక్కకు నీళ్ళు పోస్తున్న ఎంపిడిఓ

మర్కుక్, జూలై 5 (ప్రభాతవార్త): 75వ వన మహోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మర్కుక్‌లో ఎంపిడిఓ అబ్జలొద్దీన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలమేరకు మండలవ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. పలు గ్రామాల్లో ఇప్పటికే నర్సరీలు ఏర్పాటుచేసి మొక్కలను సంరక్షిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు భాస్కర్, భాగ్య భిక్షపతి, కార్యదర్శి మౌన, నాయకులు సుధాకర్‌రెడ్డి, ఏపిఎం కిరణ్, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు బుచ్చెష్‌యాదవ్, రాజేందర్

నర్సాపూర్, జూలై 5, ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఇచ్చిన అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటండి పిలుపు మేరకు శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ, 12వ వార్డులో కౌన్సిలర్లు బుచ్చెష్‌యాదవ్, గోడ రాజెందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితోపాటు అసెంబ్లీ కన్వీనర్ హెచ్‌వి రమణారావు, లోక్‌సత్తా నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ మిర్యాల శేఖర్, నాయకులు బోర్‌వెల్ రామ్‌రెడ్డి గొల్ల సత్తయ్య తదితరులు మొక్కలను నాటారు. మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

అధికారులతో ప్రత్యేక అధికారి సమీక్ష సమావేశం

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రవీందర్‌రెడ్డి

న్యాల్‌కల్, జూలై 5, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై శుక్రవారం మండల పరిషత్ ప్రత్యేక అధికారి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలానికి అభివృద్ధి పనులకై మంజూరున నిధులు, చేపట్టిన పనులు, కొనసాగుతున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహించి మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని రవీందర్‌రెడ్డి అధికారులను సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

పాపన్నపేట, జూలై 5, ప్రభాతవార్త: శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని కొత్తపల్లిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు శుక్రవారం పార్టీ మండల అధ్యక్షులు పి కొండ రాములు ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ హాజరై నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి బూత్‌లో శుక్ర, శనివారాల్లో ప్రతి కార్యకర్త 10 మొక్కల చొప్పున మొక్కలు నాటుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి మెట్టు దుర్గాప్రసాద్, మంల నాయకులు, వివిధ మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కొత్తపల్లి బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శనివారం సైతం మండలంలోని ఆయా గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు కొండ రాములు తెలిపారు.

మొక్కలు నాటుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

తునికి శ్రీ నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ. 6.21 లక్షలు

కౌడిపల్లి, జూలై 5, ప్రభాతవార్త: జిల్లాలోనే రెండవ అతి పెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండి ఆదాయం రూ.6.21 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈఓ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం నాడు తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండి లెక్కింపు వి. రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆసిస్టెంట్ కమీషనర్ శివరాజ్ హాజరైనారు. ముందుగా ఆలయ ప్రధాన ఆర్చకులు శివప్ప ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించగా, నూతనంగా ఇవో పదవి బాధ్యతలు చెప్పటిన మొదటి సారిగా ఆలయంకు ఆసిస్టెంట్ కమీషనర్ రావడంతో శాలువాలను కప్పి ఘనంగా ఇవో సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గడిచిన 91 రోజులకు సంబంధించి ఆలయ హుండిని భక్తులు, ఆలయ సిబ్బంది సహకారంతో లెక్కించినారు. ఆలయ హుండి రూ. 6,21,110'/- లు వచ్చినట్లు ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఈవో రంగారావు మాట్లాడుతు ఆలయ హుండి ద్వారా వచ్చిన ఆదాయంను అమ్మవారి బ్యాంక్ ఖాతలో జమ చేసి, ఆలయ అభివృద్ధికి ఉపయోగించడునని ఆయన అన్నారు. దిన దినాభివృద్ధి చెందుతున్న శ్రీ నల్ల పోచమ్మ ఆలయ పరిసరాలలో భక్తుల సౌకార్యర్థం కాటేజ్‌లు, మరుగు దొడ్లు నిర్మించుటకు గాను దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తొచినంత ఆర్థిక సహాయం చేసి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేయగలరని ఈఓ మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలయ మాజీ ఉత్సవ కమిటీ చైర్మెన్ తాళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తునికి ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ హుండిని భక్తులు లెక్కింస్తున్న దృశ్యం

రాహుల్ గాంధీపై అసత్య ప్రచారలు చేస్తున్నవారిపై చర్యలు తీసకోవాలని ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌లు

ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అసత్య ప్రచారాలు చేస్తున్నవారి పై చర్యలు తీసకోవాలి

నర్సాపూర్, జూలై 5. ప్రభాతవార్త : భారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ పై సోషల్ మీడియాలోఅసత్య విష ప్రచారలు చేస్తున్నవారిపై తక్షణ చర్యలు తీసకోవాలని కోరుతూ శుక్రవారం నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో సిఐ జాన్‌రెడ్డికి కాంగ్రెస్‌పార్టీ సోషల్‌మీడియా కోఆర్డి నేటర్‌లు ఫర్యాధు చేశారు. ఈమేరకు సోషల్ మీడియాలో రాహుల్‌గాంధీ పై లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తు రాహుల్‌గాంధీ పరువు ప్రతిష్టలకు భంగం కల్గిస్తున్నారన్నారు. ఈ మేరకు వెంటనే రాహుల్‌గాంధీ పై అసత్య విష ప్రచారాలుచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు సిఐ కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడి యా కోఆర్డి నేటర్‌లు మల్లేషన, సురేశ్, రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, చక్రవర్తి , మహేశ్, రాజు, రమేశ్‌గౌడ్, కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సుప్రభాతరావు ఆగడాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

రామాయంపేట, జూలై 5, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సహకారంతో కస్మాన్‌కుంటను, అక్కడి స్థలాలను కాంగ్రెస్ పార్టీ నాయకుడు చౌదరి సుప్రభాత్‌రావు అమ్ముకున్నాడని, అదే స్థలంలో నిర్మించిన అపార్ట్‌మెంట్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో దేవేందర్‌రెడ్డికి డబ్బులు ముట్ట చెప్పాడని రామాయంపేట మాజీ సర్పంచ్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ విమర్శించారు. ఈ మేరకు తాను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి విచారణ జరిపించాలని కోరుకుంటూ తెలిపారు. అపార్ట్‌మెంట్ పూర్తిగా ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్‌తో పాటు, 20 ఫీట్ల రోడ్డు మాత్రమే నిర్మించారని, పెంట్‌హౌస్ నిర్మాణం కూడా పూర్తిగా అక్రమంగా నిర్మించారని, టీఆర్ఎస్ పార్టీతోను, నాయకులతోను సుప్రభాతరావుకు ఫెవికల్ సంబంధం ఉందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే పద్మ భర్త దేవేందర్‌రెడ్డితో చీకటి సంబంధాలు, ఒప్పందాలు ఉన్నాయని, అధికారం ఉన్న సమయంలో దేవేందర్‌రెడ్డి చేసే అక్రమాలపై ఎన్నడు, ఎక్కడ కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవని తెలిపారు. ముఖ్యంగా కోనాపూర్ సొసైటీ విషయంలో దేవేందర్‌రెడ్డి అక్రమాల మీద ఎన్నడూ కూడా పెదవివిప్పిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం ఎలాంటి పదవి లేకున్నా, చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా అతని తీరు అద్దం పడుతోందన్నారు. గడిచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బూత్ కమిటీలు వేయకుండా, కార్యకర్తల ప్రచార ఖర్చులకు చెందాల్సిన ఫండ్‌ను సరిగా ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమికి కారణాల మీద విచారణ చేపట్టి వాస్తవాలు బయటపడతాయని తెలిపారు. రామాయంపేటలో 14 పోలింగ్ బూత్‌ల ఫండ్‌ను, 12 పోలింగ్ బూతులకు కూడా సరిగా ఇవ్వకపోగా మిగిలిన 2 బూతుల ఫండ్‌కు లెక్కేలేదన్నారు. నిజాలు తెలియాలంటే బూతుల వారిగా నాయకులు, కార్యకర్తలను వివరాలు అడిగితే నిజాలు తెలుస్తాయన్నారు. ఎన్నికల ఫండ్ దుర్వినియోగం చేయడం కోసం సుప్రభాతరావు బూతు కమిటీలు ఏర్పాటు చేయలేదని, ఒక్కో బూతు నుండి ఐదుగురు సభ్యులతో కమిటీ వేయాలని సూచించిన, డబ్బులు మిగిలించుకోవాలనే దుర్బుద్ధితో కమిటీలు ఏర్పాటు చేయలేదని తెలిపారు. వీటన్నింటిమీద వెంటనే విచారణ జరిపించాలని ఆయన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావును, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును కోరారు.

ఘట్‌కేసర్ మండల ప్రత్యేకాధికారిగా సాంబశివరావు

ఘట్‌కేసర్, జూలై 5, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండల ప్రత్యేకాధికారిగా ఎం.సాంబశివరావు బాధ్యతలు చేపట్టారు. మండల పరిషత్ అధ్యక్షుని పదవీకాలం ఈనెల 4తో ముగియడంతో ప్రభుత్వం మండలానికి జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేకాధికారిగా నియమించింది. ఈమేరకు మేడ్చల్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.సాంబశివరావు (డిఆర్‌డిఓ) ఘ ట్‌కేసర్ మండల ప్రత్యేకాధికారిగా వచ్చి బాధ్యతలు సీ ్వకరించారు. ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి పదవీకాలం గురువారంతో పూర్తి కావడంతో ప్రతే ్యకాధికారికి మండల బాధ్యతలు అప్పగించారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో డిఆర్‌డిఓ సాంబశివరావు బాధ్యతలు చేపట్టి ఎంపిడిఓ గీతారెడ్డి, సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్ష జరిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్లు వరాల కవితసురేష్, సతీష్

సిద్దిపేట అర్బన్/బెజ్జంకి, జూలై 5, ప్రభాతవార్త: సిద్దిపేట పట్టణంలోని 9వ వార్డు ఇందిరానగర్ 1,2వ అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అదేశాల మేరకు 0 నుంచి 5 యేండ్లలోపు పిల్లల బరువు మేళాను నిర్వహించారు. పిల్లల ఎత్తు, బరువు చూశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు వరాల కవితసురేష్, పసకుల సతీష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పిల్లల ఎత్తు, బరువుతో పాటు ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మీ, మంజుల, శాంతభాయ్, రేణుకా, శోభారాణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

చిన్న పిల్లలు వారి ఎత్తుకు సరిపడా బరువు పేరిగేలా చూడాలని తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥కృష్ణతేజ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. పుట్టిన పాప నుంచి 5 యేండ్ల గల చిన్నపిల్లల్లో పెరుగుదల సమస్యను వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చిన్న పిల్లలకు అన్న ప్రాసన, అక్షరభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, అయాలు రాచకొండ లత, హెల్త్ సూపర్‌వైజర్ కళావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాణి, పంచాయతీ కార్యదర్శి బాబు, అశా కార్యకర్తలు, మహిళా సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటిసికి ఆత్మీయ సన్మానం

ధనలక్ష్మి కృష్ణను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ భాగ్య భిక్షపతి

మర్కుక్, జూలై 5 (ప్రభాతవార్త): మండల పరిధిలోని ఎర్రవల్లి, యూసుఫ్‌ఖాన్‌పల్లి-గంగాపూర్ గ్రామాల పరిధిలోని ఎంపిటిసి తుమ్మ ధనలక్ష్మి కృష్ణ పదవి కాలం పూర్తయిన సందర్భంగా ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ భాగ్య భిక్షపతి, ఉపసర్పంచ్ కనకయ్య, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో వారిని శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భాగ్య భిక్షపతి మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి సహకరించిన ఎంపిటిసికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వికాస్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, గీసు మల్లేశం, శ్రీశైలం, వెంకటయ్య, కొమురయ్య, ఆంజనేయులు, దాసు, కనకయ్య, నరేందర్, రాంమోహన్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

సిర్గాపూర్, జూలై 5, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ నిర్వహణపై శుక్రవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నారాయణఖేడ్ ఐసిడిఎస్ సీడిపిఓ సుజాత అంగన్‌వాడి కార్యకర్తలకు అవగాహన (శిక్షణ) కల్పించారు. చిన్నారులకు ప్రాథమిక విద్యాభ్యాసంపై ఆసక్తి కల్గేలా, వివిధ కృత్యాలతో ఆకర్షింపచేయాలని ప్రత్యక్షంగా సూచించారు. కార్యక్రమంలో శిక్షకులు జమునా, సుజాత, మణికుమార్, అంగన్‌వాడి టీచర్లు ఉన్నారు.

సిర్గాపూర్‌లో ప్రీ స్కూల్ నిర్వాహణపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలి

నర్సాపూర్, జూలై 5, ప్రభాతవార్త : తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను రైతు రక్షణ సమితి నాయకులు కలిసి రైతు సమస్యలపై ఒక వినతి పత్రం ఇచ్చారు.స్వామినాథన్ కమిటీ సూచనల ప్రకారం పంటలకు కనీస మద్దతు దరలు ప్రకటించాలని, ఎంఎస్ఐని చట్టబద్రత కల్పించాలని, పంటల బీమా పథకం కింద 30 రోజుల్లో పంట నష్టానికి తక్కువ కాకుండా నష్ట పరిహారం చెల్లించాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధీ హామీ పథకాన్నికూలీలతో సంబందం ఉన్న అన్నివ్యవసాయ పనులకు సంబందిత రైతు 50 శాతం ఖర్చు భరించేవిదంగా అనుసంధానం చేయాలని, రైతులకు మూడులక్షల వరకు రుణ సౌకర్యం కల్పించాలని, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గాని , కేంద్ర ప్రభుత్వం గాని రైతులకు అన్నివిదాల సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితీ మెదక్ జిల్లా అధ్యక్షులు పత్రాల యాదాగౌడ్, జిల్లా గౌరవ అద్యక్షులు అక్కమ్మొల్ల మైసయ్యయాదవ్,జిల్లా కోశాధికారి అంతం వెంకటేశం, సంగారెడ్డిజల్లా అద్యక్షులు రాఘవేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులురామలింగారెడ్డి, హన్మకొండా జిల్లా అధ్యక్షులు భాస్కర్, వరంగల్ జిల్లా అద్యక్షులు కిషన్‌రావు లతో పాటు వివిద జిల్లా రైతు సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసిన రైతు రక్షణ సమితీ నాయకులు తదితరులు

మాట్లాడుతున్న పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సురేష్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

-పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు సురేష్

సంగారెడ్డి టౌన్, జులై 5, ప్రభాతవార్త: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర కమిటి పిలుపు మేరకు హైద్రాబాద్‌కు వెళుతున్న వారిని సంగారెడ్డి చౌరస్తాలో రూరల్ పోలీసు ఠాణా అధికారులు అక్రమంగా అరెస్టు చేసి పోలీసు ఠాణాలకు పంపడం దుర్మార్గమని జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా సంవత్సరాలు గుడుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియాంబర్స్‌మెంట్ ను అందించకుండా ప్రభుత్వం చోద్యం చూడటం తగదన విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా నాయకులు అర్జున్, సిద్దార్థ్, బన్నీ, అఖిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్

పోలీసుల అదుపులో ధర్నాకు వెళుతున్న మాజీ సర్పంచ్

న్యాల్‌కల్, జులై 5, ప్రభాతవార్త: హైద్రాబాద్‌లో శుక్రవారం నిర్వహించనున్న నిరుద్యోగ మహాధర్నాకు వెళుతున్న మండలంలోని మల్లి గ్రామ తాజీ మాజీ సర్పంచ్‌ను హద్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహాధర్నాలో పాల్గొనేందుకు వెళుతున్న మాజీ సర్పంచ్ జెట్‌గొండ మారుతిని పోలీసు ఠాణా పరిధిలోని గంగ్వార్ చౌరస్తాలో అదుపులోకి తీసుకుని పోలీసు ఠాణాకు తరలించి మధ్యాహ్నం విడుదల చేశారు.

బిజెవైఎం నాయకుల మందస్తు అరెస్ట్

పోలీసుస్టేషన్‌లో బిజెవైఎం నాయకులు

నర్సాపూర్ జూలై 5, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ని మూడు నెలలు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేస్తు బిజెవైఎం ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నారు. ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమానికి వెళ్ళకుండా శుక్రవారం నర్సాపూర్‌లో పోలీసులు ముందస్తుగా బిజెవైఎం నాయకులను అనెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారు. ముందస్టు అరెస్ట్ అయిన వారలో బిజెవైఎం నాయకులు ప్రేమ్‌కుమార్, రాజేశ్, రమేశ్, బాలరాజు, వేణు తదితరులున్నారు.

కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలి

ఎంపీ రఘునందన్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న జేఏసీ నేతలు

పటాన్‌చెరు, జూలై 5,ప్రభాతవార్త: జిన్నారం మండల కాజిపల్లి గ్రామ పరిధిలోని పరిశ్రమల నుండి వస్తున్న విపరీతమైన కాలుష్యం రసాయనిక వ్యర్థాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని కాజిపల్లి గ్రామ జేఏసి నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల బిజెపి నాయకులతో కలిసి మెదక్ ఎంపీ మాదవనేని రఘునందర్‌రావుకు కాలుష్య సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కాలుష్య పరిశ్రమల కారణంగా తమ గ్రామ ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను వివరించారు. అలాగె గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందర్ రావు వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రమకాంత్, బిజెపి సీనియర్ నాయకులు నర్సింలు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జగన్‌రెడ్డి, కాజిపల్లి బిజెపి నాయకులు జేఏసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర వ్యర్థాల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు

పటాన్‌చెరు,జూలై 5,ప్రభాతవార్త: సుస్థిర వ్యర్థాల నిర్వహణ-వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, ఐపీఎల్ ఏ అంతర్జాతీయ ఫోరమ్ 2014 పెద్ది 14వ అంతర్జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులతో చర్చలు, విజ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ యేడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేది వరకు ఈ సదస్సును హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దాదాపు 60 దేశాల నుంచి 800 నుండి ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ సమావేశంలో వ్యర్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అనే ఇతి వృత్తాలు, వ్యర్థాలు, విధానాలు, నిబంధనలు, ఇంజనీరింగ్, సాంకేతికత, సామాజిక వ్యాపారం, పరిశ్రమలు, వ్యవస్థాపకత వంటివి ఉంటాయని తెలియచేశారు. సదస్సులో భాగంగా కీలకోపన్యాసాలు ప్లీనరి చర్చలు, ప్రత్యేక సాంకేతిక కార్యక్రమాలు, ప్యానెల్ చర్చలు వంటివెన్నో ఉంటాయన్నారు. విద్యారంగ ప్రతినిధులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలో పనిచేసేవారు, ప్రభుత్వ ప్రవేటు సంస్థల ఉద్యోగులు

ఎల్లాపూర్‌లో షూటింగ్‌లో నటిస్తున్న కళాకారులు

ఎల్లాపూర్‌లో షూటింగ్ సందడి

పాపన్నపేట, జూలై 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎల్లాపూర్‌లో బోనాల పాట వీడియో చిత్రీకరణ శుక్రవారం నిర్వహించారు. డైరెక్టర్ మదన్ ఓ పాటను రూపొందిస్తున్నారు. గ్రామ శివారులో షూటింగ్ జరగుతున్నట్లు తెలుసుకున్న గ్రామస్థులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకుని షూటింగ్‌ను ఆసక్తిగా తిలకించారు. ఈ సదర్భంగా డైరెక్టర్ మధు మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి ప్రతీకగా జరుపుకునే బోనాల పండగ ప్రాధాన్యతను చూపెట్టేందుకు ఈ పాటను రూపొందిస్తున్నామన్నారు. పాటలను ప్రతి ఒక్కరు ఆదరించాలని వినతి చేశారు. షూటింగ్‌లో బలగం చిత్రం రమేష్ రేఖ, సింగర్ శ్రీ విద్య, అజయ్‌గౌడ్, నీరుడి మల్లేశం, గ్రామస్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

ఝరాసంగం, జులై 5, ప్రభాతవార్త: ఎల్గోయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదలీపై వెళుతున్న ఉపాధ్యాయులు శ్యామయ్య, రవికుమార్ తుకారాం, పాండు, హనుమతు, అపర్ణలను విద్యార్థులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలుకగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు రవికుమార్, సాయిలు, మాదవిలను గ్రామస్థులు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. గ్రామంలోని పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయుల వీడ్కోలు సభకు ఎల్గోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమే అని, విధి నిర్వాహణలో అందించిన సేవలను విద్యార్థులు, గ్రామస్థులు కలకాలం గుర్తించుకుంటారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు గుండప్ప, పాఠశాల ఉపాధ్యాయులు శోభారాణి, తుక్కప్ప, అంగన్‌వాడి టీచర్లు,గ్రామ ప్రముఖులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాడతాం

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి

బిఆర్ఎస్‌వి నాయకులకు సంఘీభావం తెలుపుతున్న బిఆర్ఎస్ నేత

సిద్దిపేట అర్బన్, జూలై 5, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ పిఎస్‌సి కార్యాలయాన్ని ఈనెల 5 ముట్టడిస్తారన్న ముందస్తు చర్యల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేటలో బిఆర్ఎస్‌వి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అదుపులోఉన్న బిఆర్ఎస్‌వి నాయకులకు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చినహామీలను తుంగలో తొక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ వేయకుండా మాజీ సిఎం కెసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తమ ఖాతాల్లో వేసుకుంటున్నారని మండిపడ్డారు. అ క్రమ అరెస్టులను అయన తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటాలు చేస్తామన్నారు. అరెస్టు అయిన వారిలో రెడ్డి యాదగిరి, మహిపాల్‌గౌడ్,రవీందర్,పర్శరాములు, పెర్క బాబు, సాయిప్రేమ్ ఉన్నారు.

పదవి ఉన్నా..లేకున్నా ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి



మాజీ ఎంపిపి, ఎంపిటిసిలను సనా మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి, జూలై 5, ప్రభాతవార్త : రాజకీయంలో పదవులు శాశ్వతం కాదని పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సంక్షేమానికి ఎల్లప్పుడూ ముందు నడవాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల పరిధిలోని గుండారంలో శుక్రవారం ఆయన స్వగృహంలో తాజా మాజీ ఎంపిపి లింగాల నిర్మల, తాజా మాజీ ఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి, లక్ష్మీ, లత, మల్లేశంగౌడ్, శారద, పద్మల పదవీకాలం ముగియడంతో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. 5 యేండ్ల పాటు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే బాలకిషన్ తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, మల్లేశం, నర్సయ్య, రాజిరెడ్డి పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలపై... ఆర్డీవోకు వినతిపత్రం

రామాయంపేట, జూలై 5, ప్రభాతవార్త : పట్టణంలో రేషన్ దుకాణాలు ఒకే చోట కాకుండా...వార్డుల వారీగా ఏర్పాటు చేయాలని కోరుతూ మెదక్ ఆర్డీవోకు మాజీ సర్పంచ్, టీపీసీసీ రాష్ట్ర అధికారప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ఉన్న ఏడు రేషన్ దుకాణాలు కేవలం 500 మీటర్ల దూరంలో పక్కపక్కనే ఉన్నాయని తెలిపారు. దుకాణాలు ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. నెల నెల రేషన్ సరుకుల కోసం వార్డు ప్రజలు మూడు కిలోమీటర్లు నడవాల్సి వస్తుందన్నారు. వివిధ వార్డులకు ఈ షాపులు ఉపయోగకరంగా లేవన్నారు. మూడు షాపులు ఒకచోట ఉన్నాయని, మరో రెండు షాపులు పక్కపక్కనే ఉన్నాయని, ఇంకో రెండు షాపులు 500 మీటర్ల దూరంలో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగకరంగా లేని రేషన్ దుకాణాలను వెంటనే అధికారులు వార్డు ప్రకారంగా ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేయాలని రామచంద్రగౌడ్ ఆర్డీవోను కోరారు.

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నేత పల్లె రామచంద్రగౌడ్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి

మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి

సిద్దిపేట అర్బన్, జూలై 5, ప్రభాతవార్త : నాటిన ప్రతి మొక్కను చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కె.ప్రస్నరాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని సిరిసిల్ల రోడ్డు పెద్దగుడి మెయిన్ రోడ్డులో కౌన్సిలర్లు ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డి, సాకి బాల్‌లక్ష్మీఆనంద్, కాటం శోభరఘురామ్, అడ్డగట్ట కావేరి అంజి, రియాజ్‌తోకలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరరాల కోసం ప్రతి ఒక్కరూ వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి ఎదిగే వరకు కంటికి రెప్పాల కాపాడాలన్నారు.

రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటించాలని సెరికల్చర్ ఐలయ్యను అదే శించారు. మొక్కలు నాటడడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అలకుంట మహేం దర్, అడ్డగట్ట శేఖర్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కమిషనర్, కౌన్సిలర్లు

వనమహోత్సవానికి రాని చైర్మన్, కౌన్సిలర్లు...

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజుతో పాటు బిఆర్ఎస్‌కు చెందిన చాలా మంది కౌన్సిలర్లు హాజరు కాలేదు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి ఎవరికి సమాచారం ఇవ్వకపోవడంతో బిఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు హాజరు కాలేదని తెలుస్తుంది.

కమిషనర్ మాత్రం చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్‌కు వనమహోత్స కార్యక్రమంలో పాల్గొనాలని సమాచారం అందించినట్లు తెలిపారు. మిగితా కౌన్సిలర్లకు మేనేజర్ శ్రీనివాస్ సమాచారం అందించారని తెలిపారు. వనమహోత్సవ కార్యక్రమం లో బిఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరు కాకపోవడానికి గల కారణాలు ఏమిటన్నది

వడ్డేపల్లిలో మొక్కలు నాటుతున్న దృశ్యం

వడ్డేపల్లిలో 'వనమహోత్సవం'

రాయపోల్ జూలై 5 ప్రభాతవార్త : గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశల్లో మొక్కలు నాటి పెంచాలని మండల ప్రత్యేక అధికారి బాబునాయక్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు అధికంగా నాటడం వలన్ల వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఏపీఎం రాములు,ఎంపీవో లక్ష్మీనారాయణ,పంచాయితీ కార్యదర్శి రాధా, బండ్ల స్వామి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

రామాయంపేట, జూలై 5, ప్రభాతవార్త : పట్టణానికి చెందిన మ్యదరి లక్ష్మణ్ గుండెకు సంబంధించిన వ్యాధితో మరణించడంతో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. పట్టణానికి చెందిన సంఘం సేవకుడు పుట్టి సందీప్ అన్ని తానై ముందుండి నడిపించారు. అలాగే వారికి మనోధైర్యాన్ని చెప్పి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అలాగే మ్యదారి లక్ష్మణ్ సోదరుడు రాంకి జాండిస్ వ్యాధితో బాధపడుతుండడం చూసి అతనికి మరో 3వేల రూపాయలను వైద్య పరంగా సహాయం చేయడం జరిగింది. పుట్టి సందీప్‌తో పాటు అతని మిత్రబృందం కూడా మరో 20 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టి సందీప్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న వారిని, అలాగే ఆపదలో ఉన్న వారిని తనవంతు సహాయం చేయడానికి నేను సైతం ముందు ఉంటానని చెప్పారు.

మండల ప్రత్యేక అధికారిగా ప్రొఫెసర్ రాధాకిషన్

ప్రొఫెసర్ రాధాకిషన్‌ను సన్మానిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనర్సింలు, సిబ్బంది

కొల్చారం, జూలై 5 ప్రభాతవార్త: కొల్చారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలి పదవీ కాలం ముగిసిన సందర్భంగా మండల ప్రత్యేక అధికారిగా జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ బాధ్యతలను స్వీకరించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రత్యేక అధికారి ఛాంబర్‌లో ఎంపీడీవో లక్ష్మీనర్సింలు సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి రాధాకిషన్ మాట్లాడుతూ మండలంలో నిర్వహించే అభివృద్ధి పనులను ఎంపీడీవోతో కలిసి పర్యవేక్షిస్తానని, మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో లక్ష్మీనర్సింలుతో కలిసి ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ రాధాకిషన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, మండల ప్రజా పరిషత్ సూపరింటిండెంట్ విఠల్ నాయక్, ఏపీవో మైపాల్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాకేష్‌గౌడ్, కోరబోయిన కాశీనాథ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రైబల్ వెల్ఫేర్‌లో మున్సిపల్ కమిషనర్ తనిఖీ

కొడంగల్,జూలై 5ప్రభాతవార్త కొడంగల్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తనికీలు నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్‌తో కలిసి పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఉదయం వేళ విద్యార్థులకు అందిస్తున్న ఇడ్లీలు,బియ్యం,వంటనూనే నాసిరకంగా ఉన్నాయని తెలిపారు. పా ఠశాలలో 600 మంది విద్యార్థులు ఉన్నా వంట ఏజెన్సీ లేకపోవడంపై పాఠశాల ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. కాగా వంట ఏజెన్సీకి బదులు బయట వ్యక్తులతో వంట చేయిస్తున్నారని ప్రిన్సిపాల్‌పై మండిపడ్డారు.



జహీరాబాద్ ఎంపిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్‌కు ఘనసన్మానం

రామాయంపేట, జూలై 5, ప్రభాతవార్త : ఎంపీ సరేష్‌షెట్కార్‌కు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్ పీసీసీ తరపున ఇంచార్జిగా నియమింపబడి, విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మంచి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్‌షెట్కార్ విజయం సాధించారు. తన విజయం కొరకు కృషి చేసిన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావును, పల్లె రామచంద్ర గౌడ్‌ను ఎంపీ సాదరంగా ఆహ్వానిచండంతో శుక్రవారం వారు ఎంపీ ఇంటికి వెళ్లారు. ఆక్కడ ఆయనను సన్మానించారు. వీరి వెంట ఓబీసీ సెల్ జిల్లా కన్వీనర్ కంభంపాటి విప్లవ్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బైరామ్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ఎండి. జహీరొద్దీన్, కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్దరాములు తదితరులు ఉన్నారు. తన విజయానికి కృషి చేసినందుకు రాంచెందర్‌గౌడ్‌ను ఎంపీ అభినందించారు.

మండల సిబ్బందికి సన్మానం..ఎంపిపికి వీడ్కోలు

ఘటకేసర్, జూలై 5, ప్రభాతవార్త: ఘటకేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఏనుగు సుదర్శణ్‌రెడ్డి అధికారులు, సిబ్బందిని సన్మానించారు. ఎంపిపి పదవీకాలం గురువారంతో ముగియడంతో ఆయన కార్యాలయ సిబ్బందిని శాలువాలతో సన్మానించి దుస్తులను బహుమతిగా అందజేశారు. ఐదు సంవత్సరాల పాటు సిబ్బంది తనకు సహకరించి తమ వంతు సేవలు అందించారని ఎంపిపి పేర్కొన్నారు. పదవీ కాలం పూర్తి కావడంతో ఎంపిపి బయటకు వెళ్లిపోతుండగా సిబ్బంది భావోద్వేగంతో మాట్లాడుతూ కంటతడి పెట్టుకొని వీడ్కోలు పలికారు. ఐదు సంవత్సరాల పాటు కార్యాలయంలో కలిసి పని చేసిన వెళ్లిపోతుండటంతో సిబ్బంది, ఎంపిపికి కృతజ్ఞతలు తెలిపి సాగనం పారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ఎల్.గీతారెడ్డి, ఏఈ పల్లా వెంక ట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చిలుగూరి కుమార్, సిబ్బంది మహమ్మద్ షరీఫ్, రాములమ్మ, గోరకంటి కుమార్, లక్ష్మి, ఉమ, సత్యవతి, మధు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, బిజెవైఎం నేతల ముందస్తు అరెస్టు

వెల్దుర్తి, జూలై 5 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని మొండి వైఖరికి నిరసిస్తూ శుక్రవారం బీజేపీవైఎం రాష్ట్ర శాఖ కలెక్టరేట్‌ల ముందు నిరసన కార్యక్రమానికి పిలునిచ్చింది. ఈ సందర్భంగా మండలంలోని బీజేపీ, బీజేవైఎం నాయకులను కలెక్టరేట్ ముట్టడికి తరలి వెళ్లకుండా పోలీసులు మందస్తుగా అరెస్టు చేశారు. వెల్దుర్తికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షులు శేఖర్‌గౌడ్, బీజీవైఎం మండల అధ్యక్షులు నవీన్ పటేల్, నాయకులు విక్రమ్‌లతో పాటు పలువురిని అరెస్టు చేశారు.

పోలీస్ స్టేషన్‌లో బీజేపీ, బీజేవైఎం నాయకులు

మొక్కలు నాటుతున్న జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

మొక్కలు నాటుదాం-కాలుష్యాన్ని నిర్మూలిద్దాం

-బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

జహీరాబాద్, జూలై 5, ప్రభాతవార్త: మొక్కలు నాటి కాలుష్యాన్ని నిర్మూలిద్దామని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం హోతి(బి) గ్రామంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం దినోత్సవాన్ని (జూన్ 23 నుంచి జులై 6వ తేదీవరకు) పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి బూత్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. ప్రతి బూత్‌లో 10 మొక్కలు నాటి రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మొక్కలను బిజెపి శ్రేణులు నాటుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు శివాజీ పాటిల్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కిష్టన్న, సుభాష్‌రెడ్డి,విశ్వనాథ్ స్వామి, ఆయా మండలాల అధ్యక్షులు శ్రీకాంత్, బంటు విశ్వనాథ్, కృష్ణారెడ్డి, గోవిందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లికార్జున్ స్వామి, జగన్నాథం, సంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాలింకర్ సంతోష్, ప్రతాప్‌రెడ్డి, అప్పం శ్రవణ్, రాజు,రమేష్, నాగేందర్, చెన్న బసవ, విష్ణు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు వద్ద క్లీన్ ఇండియా

సంగారెడ్డి టౌన్, జూలై 5, ప్రభాతవార్త: శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వారోత్సవాలను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ద్వారక రవి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం క్లీన్ ఇండియా-హెల్లీ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండేలు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చెరువులు, కుంటలు ప్లాస్టిక్, చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించి శుభ్రపర్చడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజుగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ మండల నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యాలయకార్యదర్శి దోమల విజయ్‌కుమార్, జిల్లా మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి మీనాగౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు శివగుళ నాగరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, అజయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు లింగమూర్తి, గురునాథ్, తులసిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు తేజస్విని, లక్ష్మి, సుబ్బలక్ష్మి, ప్రవీణ, మన్నే రవీందర్, శివశంకర్ పాటిల్, రాకేష్ గౌడ్, అభి, వెంకట్, సతీష్, బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

అల్లాదుర్గం, జూలై 5,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని బిజెపి జిల్లా నాయకులు కాలా రాములు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది తలపెట్టిన అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు నిర్వహించారు. గ్రామంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో రాములు, పార్టీ మండల నాయకులు రవికుమార్‌లు మొక్కలు నాటారు. వాతావరణ సమతుల్యతకు మొక్కలు అవసరమని, అందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అవి చెట్లుగా పెరిగేలా తమ వంతు కృషి చేయాలని రాములు సూచించారు. ఇదిలా ఉండగా మండల బిజెపి అధ్యక్షుఉ యాదగిర, ప్రధాన కార్యదర్శి సదానందంల ఆధ్వర్యంలో మండలలోని గడిపెద్దాపూర్‌లో మొక్కటు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

అమ్మ పేరిట మొక్కలునాటిన బిజెపి నాయకులు

జోగిపేట, జూలై 5, ప్రభాతవార్త: అందోలు చెరువులో బిజెపి నాయకులు, కార్యకర్తలు అమ్మపేరిటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం భాగంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఇందులో బిజెపి సీనియర్ నాయకులు ప్రభాత్‌జైస్వాల్, రుద్రారం మాణయ్య, ఎర్రారం సతీష్, మహెందర్, సుమన్, ఆంజనేయులు, హరీష్‌లు పాల్గొన్నారు.

8న ఉచిత కంటి వైద్య శిబిరం

సదాశివపేట, జులై 5, ప్రభాతవార్త: ఈ నెల 8న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సాదాశివపేట అధ్యక్షుడు బోడపల్లి శంకరప్ప తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగ సంఘం కార్యాలయంలో హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి వారు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు అందచేస్తారన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి టీ పండరి, కోశాధికారి చింత జనార్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవం

మొక్కలు నాటుతున్న దృశ్యం

బెజ్జంకి, జూలై 5, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా శుక్రవారం అన్ని గ్రామాల్లో అట్టహాసంగా ప్రారంభించారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే మండల కేంద్రంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఎంపిడిఓ లక్ష్మప్ప పాల్గొని మొక్కలు నాటారు. పెరికబండ గ్రామంలో ఎంపివో విష్ణు, ఎపిఎం నర్సయ్యలు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమం

మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకన్న

హుస్నాబాద్ రూరల్, జూలై 5, ప్రభాతవార్త : పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డలు క్షేమంగా, ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని 20వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో కౌన్సిలర్ వాల సుప్రజనవీన్‌రావు ఆధ్వర్యంలో చిల్రన్ గ్రోత్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 0 నుండి 5 సంవత్సరాల పిల్లల వయస్సుకు తగ్గట్టుగా బరువు ఉన్నారా లేదా, వారిలో పోషక విలువలతోపాటు గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యం గురించి వారికి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పౌష్టికాహారంగా గుడ్లు, ఆకు కూరలు,పాలు,మాంసం ఎక్కువ తీసుకోవాలని సూచించారు. పిల్లల,గర్భిణీ,బాలింతల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే వారికి గుడ్లు,పాలు,ఆహారం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం బాలింతలు,గర్భిణీ స్త్రీలకు గుడ్లు,పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి పలకలకు, సీలింగ్ ఫ్యాన్ అందజేత

బెజ్జంకి, జూలై 5, ప్రభాతవార్త : తోటి మిత్రుడి జ్ఞాపకార్థం తమ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్, 20 పలకలను అందజేసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన చిలుముల పవన్ ప్రమాదవశాత్తు మృతి చెందగా తోటి మిత్రులు అజయ్, అనిల్, అరవింద్, లోకేష్‌లు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి అతని జ్ఞాపకార్థం సీలింగ్ ఫ్యాన్‌తో పాటు 20 పలకలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాచకొండ లత, పాఠశాల ఉపాధ్యాయులు భారతి,అయా మానస తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి నేతల నిర్బంధాలను వ్యతిరేకిస్తున్నాం

ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శశికాంత్

రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 5, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి వెళ్తారేమోనని రామాయంపేటలో ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. శుక్రవారం ముందస్తు